# నల్లూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాల టాయిలెట్స్ నిర్మాణానికి

# శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు గారు అన్నారు. కపిలేశ్వరపురం మండలం, నల్లూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థినుల, విద్యార్థుల సౌకర్యార్థం మనబడిమనభవిష్యత్ పథకంలో రూ.14.60 లక్షలతో నూతనంగా నిర్మించనున్న టాయి లెట్స్ నిర్మాణ పనులకు ఆయన బుధవారం శాస్త్రోక్తంగా భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మా ట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యా ర్థులకు, ముఖ్యంగా విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులతో కూడిన టాయిలెట్స్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. మౌలిక వసతుల కొరత కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ఈ నిర్మాణ పనులను గడువులోగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంట్ టీడీపీ ఉపాధ్య క్షులు ముత్యాల వెంకట్రావు, రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ మాచవరపు విజయకుమారి, గ్రామ శాఖ అధ్యక్షులు మేడిశెట్టి శ్రీనివాస్, పెనుమర్తి జగదీష్, నరాల వెంకటరమణ, ఇసుకపల్లి సూర్యారావు, వెన్న భీమలింగం, ఖండవల్లి తాతరాజు తదితరులు పాల్గొన్నారు.